**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**ప్రచురణార్థం/ ప్రసారార్థం:**

**తేది : 18.07.2015**
**విజయవాడ**

కర్నూలు జిల్లా సిపియం సీనియర్ నాయకురాలు, ఐద్వా రాష్ట్ర నాయకురాలు టి. లక్ష్మమ్మగారి మరణం జిల్లా ప్రజాతంత్ర, మహిళా ఉద్యమానికి తీరని లోటు. వారి మృతికి సిపియం రాష్ట్ర కార్యదర్శి పి.మధు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాటూరు రామయ్యగారు తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు.

కర్నూలు జిల్లాలో పాములపాడు, వేంపెంట గ్రామంలో సనాతన బ్రాహ్మణ కుటుంబంలో పుట్టి చిన్నప్పుడే మార్క్సిజానికి ఆకర్శితురాలై ఉద్యమంలో భాగస్వాములయ్యారు. కర్నూలు జిల్లా కమ్యూనిస్టు ఉద్యమంలో ఒకరైన టి.నర్సిహ్మయ్యగారిని వివాహం చేసుకొని జీవితాంతం ఆయనకు చేదోడు వాదోడుగా వుంటూ కర్నూలు జిల్లా ఉద్యమ అభివృద్ధికి తనవంతు కృషిచేశారు.

ఆనాడు కాంగ్రెస్ దుర్మార్గానికి వ్యతిరేకంగా భూమికోసం, భుక్తికోసం సాగిన పోరాటంలో నర్సింహ్మయ్య గారు జైల్లో వున్న సందర్భంలో భయపడకుండా ప్రజా ఉద్యమాల్లో పాల్గొంటూ తమ ముగ్గురు పిల్లలను విద్యార్థి ఉద్యంలో చేర్పించి మార్గదర్శకం చూపించారు. ఆ మార్గదర్శకంలోనే నేటి వరకు తెలకపల్లి రవి పయనిస్తున్నారు. అటువంటి ధీరశాలి లక్ష్మమ్మగారు. వారి మృతికి సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబానికి సానుభూతిని ప్రకటిస్తున్నాము. లక్ష్మమ్మగారి ఆశయాలకోసం కృషిచేయాలని ఆశిస్తూన్నాం.

ఆర్. లక్ష్మయ్య

**(ఆర్. లక్ష్మయ్య)**
ఆఫీసు కార్యదర్శి